ACT Bilingual Education Alliance

# మాతృ భాషను పరిరక్షించండి - మీ పిల్లల భవిష్యత్తును మెరుగుపరచండి

చిన్నతనంనుండే మీ పిల్లలు మీ భాషలోనే చదివడానికి వ్రాయడానికి ప్రోత్సహించడం చాలా ముఖ్యం

పిల్లలు మాతృ భాషలో అక్షరాస్యత, భాషా పరిజ్ఞానము కలిగివుండడం వలన:

- కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకుంటారు
- తమకై ఒక గుర్తింపుని పొందడం, తమదనే భావన కలిగి ఉండడం
- మంచి చదువరులు గాను, శ్రోతలుగాను మరియు సంధాన కర్తలుగాను వ్యవహిరిస్తారు
- బడిలో విజయోత్సాహకులుగా తీర్చిదిద్దబడతారు
- ఉన్నత ప్రమాణాలు గల చదువు, మెరుగైన ఉద్యోగాలు మరియు ప్రయాణాలు చేపడతారు

మాతృ భాష చదువుకున్న తదుపరి ఆంగ్లం లేక రెండు భాషలూ ఒకేసారి నేర్చుకోవడం ఎక్కువ కాలం పట్టే అవకాశం ఉంటుంది కాని పిల్లలకెప్పుడూ ప్రతికూలత ఉండదు.

పరిశోధనలు ప్రకారం బహు భాషల్లో ప్రావీణ్యం కలిగిన పిల్లలు:

- సృజనాత్మకతతో కూడిన ఆలోచనా దృక్పథం కలిగి ఉండి సమస్యలను సునాయాసంగా పరిష్కరించగలరు
- వృద్ధి చెందిన జ్ఞాపకశక్తి, ఏకాగ్రతతో కూడిన నైపుణ్యాన్ని కలిగి ఉంటారు

## బహుభాషియత బహుప్రియం!!!

**మీరెలా సహాయం చేయగలరు?**

పిల్లలకు ప్రమాణాలతో కూడిన పరిమాణాత్మక భాషా పరిజ్ఞానం అందివ్వడంలో సఫలీకృతులం కావాలి. మాతృ భాషలోని మాధుర్యాన్ని అమ్మకంటే గొప్పగా ఇంకెవరు చెప్పగలరు! తలిదండ్రులుగా మీరు నిర్మాణాత్మకమైన అక్షర జ్ఞానం అందివ్వడంలో సహాయం చేయగలరు.

- వీలైనంత వరకూ మీ మాతృ భాషలోనే మాట్లాడండి - ప్రతి సంభాషణలోనూ, కుటుంబ దినచర్యలోనూ, బయటకు వెళ్ళినపుడు, విందు వేడుకల్లోనూ...
- కుటుంబ బంధు వర్గాల్లో అందరిని మాతృ భాషలోనే మాట్లాడడానికి ప్రోత్సహించడం
- మాతృ భాషలో పాటలు పాడడం, కథలు, సామెతలు చెప్పి వాటికి అర్థం చెప్పడం
- గుంపుగా కలిసి చదవడం, చదివినదాని గురించి చర్చించడం
- అంతర్జాలంలో అందుబాటులోనున్న దిన, వార పత్రికలు చదవడం, వ్రాయడం. ఆసక్తికర విషయాలపై కూలంకుషంగా చర్చించడం, చిత్రాలతో కూడిన పుస్తకాలు, హాస్య కథలు, ధ్వనితో కూడిన పుస్తకాలు చదవడం
- ఆంగ్లంలో వ్రాసిన కథలు, వ్యాసాలు మాతృ భాషలో చర్చించడం
- పిల్లలకు బడిలో ఇచ్చిన ఇంటి పని (హోం వర్క్) లేదా ప్రాజెక్ట్ పనులు మాతృ భాషలో వివరించడం
- మాతృ భాషలోని చిత్రాలు, ధారావాహికలు పిల్లలతో కలిసి చూడడం
- మాతృ భాషలో సంగీతం వినడం, సంస్కృతి పరమైన ఆటలాడడం

ఆంగ్ల భాషలోని ప్రతి వాక్యం మాతృ భాషలోకి తర్జుమా చేయడం అంత సులువైన పని కాదు. కాని అవకాశం దొరికినప్పుడు మాతృ భాష మననం చేసుకుంటే పిల్లలు వాక్పటిమ, వ్యాకరణంపై పట్టు సంపాదిస్తారు.

**FOR MORE INFORMATION AND TO CONTACT OTHER BILINGUAL FAMILIES IN THE ACT**

- Visit the ACT Bilingual Education Alliance website at https://actbilingual.weebly.com/ or follow on Facebook @ACTBEA
- Join the Facebook group: Canberra Bilingual Families

**Some References**


- *The benefits of Multilingualism*: http://www.multilingualliving.com/2010/05/01/the-benefits-of-multilingualism-full-article/
- *What the research shows*: https://www.actfl.org/advocacy/what-the-research-shows
- *Place of first language*: http://www.tesol.org.au/Advocacy/Place-of-First-Language